## నాణ్యమైన విద్యుత్ సరఫరాకే స్మార్ట్ మీటర్లు

రైతులను తప్పుదోవ పట్టించటానికి ప్రతిపక్షం కుట్ర

పారదర్శకంగా టెండర్లను నిర్వహిస్తాం : మంత్రి పెద్దిరెడ్డి



రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడానికే వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం జరుగుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రైతులను తప్పుదోవ పట్టించటానికి ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా కుట్రలు పన్నుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.

మెయిన్‌లో


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## తిరుమల ఆలయం మూసివేత

-రాత్రి శుద్ధి అనంతరం తెరచుకున్న తలుపులు



సూర్యగ్రహణం ప్రభావంతో మంగళవారం ఉదయం తిరుమల ఆలయాన్ని మూసివేసిన దృశ్యం



గ్రహణం పూర్తిగా వీడిన తరువాత రాత్రి 7.30 గంటలకు తెరుచుకున్న తిరుమల ఆలయ తలుపులు

తిరుమల/తిరుపతి, అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:

సూర్యగ్రహణంప్రభావంతో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు 12గంటలు తిరుమలలో వెంకన్న ఆలయాన్ని మూసివేయగా, తిరుపతి పరిసరాల్లోని టిటిడి అనుబంధ ఆలయాలన్నీ 6గంటలపాటు మూతబడ్డాయి. సూర్యగ్రహణంతో ఆలయాలన్నిటినీ మూసివేసి భక్తులకు దర్శనాలను నిలిపివేశారు. గ్రహణం వీడటంతో మెల్లగా ఆలయాలన్నీ శుద్ధి చేసిన తరువాత రాత్రి 7.30గంటలకు తలుపులు తెరచుకున్నాయి. మంగళవారం సాయంత్రం 5.11గంటల నుంచి రాత్రి 6.27గంటల వరకు సూర్యగ్రహణం ప్రభావం. గ్రహణం పూర్తిగా వీడిన తరువాత తిరిగి తిరుమల ఆలయంతోబాటు తిరుపతిలో శ్రీగోవిందరాజస్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, కల్యాణవేంకన్న ఆలయం, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయాలు, తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాల్లో శుద్ధి, పుణ్యాహవచనమ్ చేసి తలుపులు తెరిచారు. స్వామి, అమ్మవార్లకు నైవేద్యం యధావిధిగా నివేదించి ఏకాంత సేవతో రాత్రి 9గంటలకు ఆలయాలు తిరిగి మూతబడ్డాయి. ఆలయాల డిప్యూటీ ఇఓలు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## భోళాశంకరునికి శాంతి అభిషేకాలు

### దర్శనానికి భక్తులకు తిప్పలు



దర్శనానికి క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

అరుదుగా వచ్చే సూర్యగ్రహణం. దేశంలోని ఆలయాలు మూత. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'శాంతి అభిషేకాలు' వివిధ రాసుల వారికి దోషం ఉంటే నివృత్తి అవుతుందనే నమ్మకంతో దక్షిణ భారత దేశంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. మంగళవారం సూర్యగ్రహణానికి భక్తులు సోమవారం రాత్రికే పట్టణంలో ఎటు చూసినా భక్త జనులతో నిండిపోయింది. మంగళవారం వేకువ జాము నుంచి పట్టణంలో ఎటు చూసినా శివనామస్మరణతో దద్దరిల్లింది. అంచనాలకు మించి భక్తులు రావటంతో దేవస్థానం అధికారులు కూడా ఏమి చేయలేని నిస్సహాయ స్థితి చోటు చేసుకుంది. వివిధ సేవలు ద్వారా సుమారు రూ.కోటి వరకు ఆలయానికి ఆదాయం వచ్చినట్లు అధికారులు ధృవీకరించారు. గ్రహణ కాలంలో సుమారు పాతికవేల మందికి పైగా దర్శనం చేసుకున్నట్లు సమాచారం. వేకువ జాము నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు జరి పించుకొనుటకు భక్తులు తండోపతండాలుగా నిరీక్షించారు.

ముల్లోకాల్ని ఏలే కైలాసనాధుడు శ్రీకాళహస్తిలో స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దేవాలయంలో సూర్య, చంద్రగ్రహణాల సందర్భంగా ఆలయాన్ని మూసివేసే సంప్రదాయం లేదు. ఆ స మయంలో తొమ్మిది నక్షత్రాలు, 27 రాసుల్ని తన అలంకార కవచంగా ధరించిన భోళాశంకరునికి శాంతి అభిషేకాలు జరపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో గ్రహణ కాలాభిషేకాలకు విస్తృత ప్రచారం నిర్వహించారు. దాంతో దేశ నలుమూలల నుంచి విఐపిలు సామాన్య భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. దాంతో ఇక్కడ బస చేయటానికి గదుల్లేక తల్లడిల్లారు. ఓ వైపు ఎండలు దడపుట్టిస్తున్నా రాత్రంతా శివరాత్రి పర్వదిన జాగరణ అన్నట్లు మారింది. ఇక ఆలయంలో వేకువ జాము నుంచి టిక్కెట్లు కోసం గంటల తరబడీ నిరీక్షించాల్సి వచ్చింది. ' దేవస్థానం నిర్ణయించిన మేరకు 'గ్రహణం' సమయంలో శాస్రోక్తంగా అభిషేకాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. గ్రహణ కాలంలో వేదపండితుల వేద మంత్రాలతో అర్చకులు సంకల్పం చేశారు. మొదట శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి తరువాత శ్రీకాళహస్తీశ్వరునికి భక్తి శ్రద్దలతో అభిషేకించారు. అభిషేక సేవలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి కుటుంబసభ్యులతో విచ్చేశారు. విశేష సంఖ్యలో న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. వారి దర్శనాలకు అధికారుల తిప్పలు వర్ణనాతీతం. మరో వైపు ప్రోటోకాల్ విఐపిలు, మరో వైపు రాజకీయ నాయకుల సందడి చోటు చేసుకుంది. గ్రహణ కాలంలోనే అందరూ దర్శనం చేసుకోవాలనే పట్టుదలతో కొంత గందరగోళం చోటు చేసుకుంది.

**అంతా గందరగోళం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గ్రహణ కాలాభిషేకానికి వచ్చిన భక్తుల దర్శనాలు గందరోగళంగా మారింది. గతంలో పని చేసిన అధికారి మహాలఘుదర్శనాన్ని ఏర్పాటు చేసి శివరాత్రి సమయంలో కూడ అందరికి సుదర్శనం ఏర్పాటు చేసి సెహభాష్ అని పించుకున్నారు. కానీ మంగళవారం పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది, గత కొంత కాలంగా సామాన్యులకు దర్శనాల్లో అగ్రపీఠం అని ప్రకటించిన దేవస్థానం అధికారులు కొంత మందికి మాత్రం అంతరాలయ దర్శనం భాగ్యం కల్పించి వారి మెప్పుకు పాటుపడ్డారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. సామాన్యులకు ఏర్పాటు చేసిన దర్శనం రెప్పపాటుకూడా లభించలేదు. ఒక దశలో ఆలయంలో గంటల కొద్ది దర్శనం కోసం నిరీక్షించిన భక్తులు సహనం కోల్పోయారు. అయితే భక్తి భావంతో వచ్చిన తాము కొంత సమయం నిరీక్షించినా పుణ్యమే అని సర్దుకున్నారు. అభిషేకం సమయంలో మంత్రి, ప్రోటోకాల్ విఐపిలను అంతరాలయంలో కూర్చొబెట్టి మిగిలిన భక్తులను దర్శనాల అవకాశం కల్పించారు. ఇఓ వికె సాగర్‌బాబు, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సూరింటెండెంట్ అయ్యన్న, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులురాజు, హరియాదవ్ సిబ్బంది పర్యవేక్షించారు.

## అమ్మవారి ఆలయం మూసివేత..

తిరుచానూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:



సూర్యగ్రహణం కారణంగా మంగలవారం తిరుచానూరు పద్మావతీ అమ్మవారి ఆలయం తలుపులు ఉదయం 8 గంటలకు మూసివేశారు. గ్రహణం సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీగా వస్తోంది. కావున గ్రహణం అనంతరం రాత్రి 7 గంటలకు ఆలయ తలుపులు తెరచి ఆలయ శుద్ధి, కైంకర్యాలు నిర్వహించి, ఆ తరువాత భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, సూపరింటెండెంట్ శేషగిరి, ఏవిఎస్‌ఓ శైలేంద్రబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో తప్పులు లేని రికార్డులు

# రికార్డులు తయారు కావాలి

**- జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ**



తిరుపతిరూరల్, అక్టోబర్25 ప్రభాతవార్త:

రీ సర్వేలో తప్పులు లేని రికార్డులు తయారు చేయాలని తహశీల్దార్స్, సర్వేయర్లను జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైయస్సార్ జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా రీ సర్వే రికార్డులలో చిన్నపాటి తప్పులు కూడా లేకుండా చూడాలన్నారు. మంగళవారం స్థానిక ఎస్వీ యూనివర్శిటీ సెనెట్ హాలులో జిల్లాలో రీ సర్వే నిర్వహిస్తున్న సంబంధిత మండల తహశీల్దార్స్, సర్వేయర్లతో, విఆర్వోలతో జె.సి. సమావేశమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రికార్డులలో ఉన్న తప్పులను సరి చేసే విధానాన్ని వివరించి, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సమావేశంలో జె.సి. డికె. బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో 64 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించామని, ఫైనల్ ఆర్.ఓ.ఆర్ 61 గ్రామాలలో పూర్తి చేసామని తెలిపారు. వీటికి సంబందించి పట్టాదారుల పేర్లలో అక్షర పొరబాట్లను సరిదిద్దవచ్చునని, కానీ పూర్తిగా పేరు మార్చటానికి వీలు లేదన్నారు. వెబ్‌ల్యాండ్ మేరకు రికార్డులను సరిచూసుకోవాలని, రీ సర్వే జరిగిన గ్రామాల్లో అన్‌లైన్ నందు సరిదిద్దే విధానం లేని వాటిని నిర్దేశించిన ప్రోఫార్మా ద్వారా వెంటనే తెలియజేయాలని సూచించారు. భూ రికార్డులను మనం వంద సంవత్సరాల తర్వాత రీ సర్వే నిర్వహిస్తున్నామని, ఈ రీ సర్వేలో ఖచ్చితమైన భూ రికార్డులు రైతులకు అందుతాయని తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఓపెన్ అయిన ఎడిట్ ఆప్సన్ ద్వారా మరోమారు రికార్డులన సరిదిద్దే అవకాశం కలిగిందన్నారు. త్వరలో అందంచనున్న పట్టాదారు పాసుపుస్తకాలలో మీరు రీ వెరిఫికేషన్ తర్వాత అందించే ఫైనల్ డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డ్సు మేరకు నమోదైతుందన్నారు. తహశీల్దార్స్, సర్వేయర్లు అడిగిన సందేహాలను జె.సి., డి.ఆర్వో శ్రీనివాసరావు నివృత్తి చేసారు. సమావేశంలో రీసర్వే నిర్వహించిన డక్కిలి (6గ్రామాలు), నాగాలాపురం (2), పిచ్చాటూరు (2), ఓజిలి (1), నాయుడుపేట (3), దొరవారిసత్రం (3), సూళ్ళూరుపేట (5) తడ (4), చంద్రగిరి (1), వెంకటగిరి (2), బాలయపల్లి (2), చిట్టమూరు (8), వాకాడు (8), కోట (2), చిల్లకూరు (6), గూడూరు (' 4) మండలాల్లో61గ్రామాలలో రీసర్వే నిర్వహించిన తహశీల్దార్స్, సర్వేయర్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

## 699 గ్రామాలలో

# డ్రోన్ సర్వే పూర్తి

**-రిజర్వాయర్లు, రహదారుల భూసేకరణ పనులు వేగవంతం**

**-జిల్లా కలెక్టర్ హరినారాయణన్**



చిత్తూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

జిల్లాలో భూముల రీ సర్వేకు సంభందించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఇప్పటికే 699 గ్రామాలకు డ్రోన్ సర్వే పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. అలాగే జిల్లాలో వివిధ ప్రాంతాలలో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్లు, జాతీయ రహదారుల నిర్మాణాలకు సంభందించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ హరినారాయణన్ మంగళవారం సాయంత్రం సర్వే ఏడీ, ఆర్డీఓలు, తహశీల్దార్‌లు, డీఐలు, మండల సర్వేయర్లు, సచివాలయాల ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 699 గ్రామాల డ్రోన్ సర్వే పనులు పూర్తయాయ్యయని, అలాగే ఇప్పటి వరకు 204 గ్రామాలకు సంభందించి ఓఆర్ఐ షీట్లు రావడం జరిగిందన్నారు. అలాగే 124 గ్రామాలకు సంభందించి డ్రాఫ్ట్ ఆర్ఓఆర్ పనులు పూర్తయ్యాయని, 115 గ్రామాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 38 గ్రామాలకు సంభందించి గ్రామ సరిహద్దులను గుర్తించడం జరిగిందని 16 గ్రామాలకు సంభందించి ప్రభుత్వ భూములను గురి_ంపు కార్యక్రమం జరుగుతోందన్నారు. మిగిలిన ప్రాంతాల్లో గ్రౌండ్ గ్రూటింగ్ వివిధ దశల్లో జరుగుతున్నాయని, ప్రస్తుతం జరుగుతున్న వెరిఫికేషన్ పనులు దాదాపు పూర్తయ్యాయని ఈ వెరిఫికేషన్‌ను క్లస్టర్ స్థాయిలో మరో సారి సరి చూసుకోవాలని తహశీల్దార్‌లను ఆదేశించారు. అలాగే జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించడానికి ప్రభుత్వం రిజర్వాయర్లు, జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ చేపడుతుందన్నారు. ఈపనులకు సంభందించిన భూసేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ జెసీ వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్మోహన్‌రెడ్డి పాలన

# పదికాలాల పాటు కొనసాగాలి

-మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయిలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలన పది కాలాల పాటు కొనసాగాలని, రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ది దిశగా సాగాలని ముల్లోకాల్ని ఏలే స్వయంభువుని ప్రార్థించానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యగ్రహణం సందర్భంగా మంత్రి కుటుంబసభ్యులతో కలసి స్వయంభువు సేవల్లో పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన సూర్యగ్రహణం సందర్భంగా పూజలు జరుపుకున్నారు. తరువాత ఆయన్ను కలసిన విలేకరులతో మాట్లాడుతూ గ్రహణం సదర్భంగా అమ్మవారిని దర్శించుకోవటం శుభ పరిణామం అన్నారు. అలాగే నేడు రాష్ట్రంను విజయపథంలో నడిపిస్తున్న యువనాయకుడు జగన్మోహన్‌రెడ్డి ప్రజా రంజకంగా పరిపాలి స్తున్నారు. ఆయనకు ముక్కోటి దేవతల ఆశీర్వచనాలను అందించాలని కోరానన్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి బోర్డు సభ్యులు జయశ్యాం, మున్నారాయల్, జూలుగంటి సుబ్బారావు, సునీత, మహీధర్‌రెడ్డి తదితరులున్నారు.

### ఉష్ణోగ్రతలు

25/10/2022



- తిరుపతి 33 డిగ్రీలు
- చిత్తూరు 34 డిగ్రీలు
- మదనపల్లి 26 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 34 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

### బంగారం ధరలు

25/10/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,740

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,172

### కోడిగ్రుడ్ల ధరలు

25/10/2022



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

## కుదువ దుకాణంలో చోరీ

**రూ.40 లక్షల విలువైన బంగారు, వెండి, ఆభరణాల చోరీ**



దుండగులు దుకాణంలోకి ప్రవేశించడానికి వేసిన కన్నం

గంగాధర నెల్లూరు అక్టోబరు 25 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బస్టాండు కూడలి వద్ద వున్న బాలురామ్‌కి చెందిన కుదువ వ్యాపారం దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల కథనం మేరకు ఆదివారం రాత్రి బాలురామ్‌కి చెందిన దుకాణానికి వెనుక వైపు నుంచి కన్నం వేసి ప్రవేశించడానికి దుండగులు ప్రయత్నించారు. అయితే ఆ గోడను కాంక్రిట్‌తో కట్టడంతో పక్కనే వున్న విజయ్‌కు చెందిన ప్రొవిజన్ దుకాణానికి కన్నం వేసి అందులోకి ప్రవేశించి అందులో నుంచి బాలురామ్‌కి చెందిన దుకాణం గోడకి లోపలి నుంచి కన్నం వేసి దుండగులు బాలురామ్ దుకాణంలోకి చేరుకున్నారు. బాలురామ్ చుట్టుప్రక్కల గ్రామస్తుల వద్ద నుంచి 16 మాసాలుగా సుమారు 80 కేజీల వెండిని తాకట్టు వుంచుకున్నారు. అయితే తాకట్టు వుంచుకున్న బంగారం, నగదును దుకాణంలోని సేఫ్ లాకర్లో భద్రపరిచారు. దుండగులు లాకర్ను ధ్వంసం చేసి నగలు చోరీ చేయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. బయట ఉంచిన సుమారు 80 కిలోల వెండి చిన్న చిన్న బంగారు ఆభరణాలతో పాటు విజయ్‌కి చెందిన క్యాష్ బాక్స్‌లో నుంచి సుమారు 12 వేల రూపాయల నగదును అపహరించారు. సోమవారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన స్థానికులు గోడకు వేసిన కన్నం చూసి పోలీసులకు సమాచారం అందించడంతో చోరీకి గురైనట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న సిఐ మద్దయ్యాచారి ఎస్సైఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో సంఘటన స్థలాన్ని చేరుకుని గురైన రెండు దుకాణాలను పరిశీలించి చిత్తూరు ఐడి పార్టీ క్లూస్ టీంకు సమాచారం అందించారు. వెంటనే ఈ టీంలు రంగంలోకి దిగి చోరీకి సంబందించిన ఆధారాలను సేకరించారు. దుండగులును ప్రత్యేక నిఘా వేసి త్వరలోనే పట్టుకుంటామని సిఐ మద్దయ్యాచారి తెలిపారు.

# టపాసులతో పెరిగిన కాలుష్యం !

ప్రభాతవార్త-తిరుపతి:

పర్యావరణాన్ని కాపాడుకోవాలని ,ప్రమాదకరంగా మారిన కాలుష్యం శాతాన్ని తగ్గించాలని ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛందసంస్థలు ప్రతి ఏడాది ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా జనంలో మాత్రం స్పందన శూన్యమేనని చెప్పుకోవచ్చు. కాలుష్యాన్ని నివారించడానికి పచ్చని మొక్కలు పెంచడం, చెట్లను సంరక్షించుకోవడం ఒక్కటే కాదు నినాదం. ఆధ్యాత్మిక, యాత్రాస్థలం తిరుపతి నగరంలో పెరిగిన కాలుష్య శాతాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం, టిటిడి కూడా ముందుచూపుతో వ్యవహరిస్తోంది. అందుకు తగ్గట్లు ప్రత్యామ్నాయంగా డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచే వాహనాలను ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే టిటిడి, ప్రైవేటు వ్యక్తులు విద్యుత్ వాహనాలను వినియోగిస్తున్నారు. ఈ వాహనాలపై ప్రభుత్వం కూడా కొంతమేరకు సానుకూలంగా స్పందిస్తోంది. అయితే పండుగల వేళ ముఖ్యంగా ప్రముఖ పర్వదినాల్లో ఇంకా దీపావళి పండుగ వేళ భారీ శబ్ధాలు వచ్చే, కాలుష్యానికి కారణమయ్యే భారీ టపాసులు కాల్చరాదని, వాటి వల్ల వెలువడే వాయువులు, పొగ ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా ఊపిరితిత్తుల సమస్యలు, శ్వాససమస్యలతో ఇబ్బంది పడేవారికి ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరికలు ఉన్నాయి. అయినా ఒక్క దీపావళి పండుగరోజు మాత్రమే కాల్చే టపాసులు వల్ల వెలువడే పొగ, కాలుష్యం 15రోజుల వరకు నగరంలో, పరిసరాల్లో వ్యాపించి వాతావరణాన్ని తీవ్రంగా కాలుష్యానికి గురిచేస్తోందని కాలుష్యనియంత్రణ మండలి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న కాలుష్యభూతాన్ని పూర్తిగా నివారించడానికి పర్యావరణ శాస్త్రవేత్తలు, కాలుష్యనియంత్రణ మండలి నామమాత్రంగా ఆయా రోజుల్లో ప్రచారం చేయడం తప్ప ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నాయనే విమర్శలు లేకపోలేదు. హరితటపాసులను కాల్చాలని చేస్తున్న ప్రచారం బూడిదలోపోసిన పన్నీరే అవుతోంది. పెరిగిన టపాసుల ధరలను కూడా జనం ఖాతరుచేయకుండా భారీగానే నగరంలో కాల్చారంటే ఆదాయం ఏ పాటిదో అర్ధమవుతుంది. ఈ ఏడాది పెరిగిన కాలుష్యంతో సోమ, మంగళవారాల్లో తిరుపతి నగరంలో కాల్చిన టపాసులతో కాలుష్యం ప్రమాదకరంగా మారిందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంకా భారీమొత్తంలో శబ్ధాలు వచ్చే టపాసులు కాల్చడం, చిచ్చుబుడ్లు, లక్ష్మీబాంబులు. ఆటంబాంబులు, రాకెట్స్, భారీ శబ్ధాలు వచ్చే టపాసులు కాల్చడం వల్ల తిరుపతి పూర్తిగా చీకటిమయంతో టపాసుల పొగతో అలముకుంది. ఈ ఏడాది టపాసుల ధరలు కూడా అమాంతం పెరిగినా నగరవాసులు



భారీగానే కొనుగోలుచేసి తమతమ స్థాయిని చాటుకునేలా టపాసులతో జనాన్ని హడలెత్తించారు. ప్రతి ఏటా దీపావళి పర్వదినం సందర్భంగా భారీగానే తిరుపతిలో టపాసులు కొనుగోలుచేస్తుంటారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అపార్టుమెంట్స్ యజమానులు, ప్రభుత్వ ఉద్యోగులు, డిష్ ఆపరేటర్లు, వ్యాపారులు ఇలా పలురకాల వ్యక్తులు టపాసులను భారీగానే కొనుగోలుచేస్తుంటారు. ప్రభుత్వం ఇలాంటి వారిపై ఓ కన్నేసి ఉంచి అధిక శబ్ధాలు వచ్చే, పర్యావరణాన్ని దెబ్బతీసే. కాలుష్యం సృష్టించే టపాసులు విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవడం, లేదా భారీగా కొనుగోలుచేసే వారి ఆదాయాన్ని ,పాన్‌కార్డు, ఆధార్‌కార్డు పరిశీలించడం చేయాలని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుంటే కాలుష్యంశాతం పెరిగిపోవడానికి కారణమవుతారని అంటున్నారు. దేశరాజధాని ఢిల్లీలో ఇప్పటికే టపాకాయల విక్రయాలు, కొనుగోలు, కాల్చడం పూర్తిగా నిషేధించినట్లే యాత్రాస్థలం, ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో పర్యావరణాన్ని కాపాడటానికి కఠిన చర్యలు తీసుకోవడం ఒక్కటే పరిష్కారమని జనం చెబుతున్నారు. మరి అధికారులు తీరు ఏంటో జనం బాధలు పట్టించుకొనేవారెవరో తెలియాల్సి ఉంది.

# కాణిపాకంలో భారీగా వాహన పూజలు

## -కిక్కిరిసిన వాహనపూజా మండపం

కాణిపాకం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:
దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా సోమవారం కాణిపాకం దేవస్థానంలో వాహనపూజలు భారీగా జరిగాయి. సూర్యగ్రహణం సందర్భంగా సోమ, మంగళవారాల్లో జరుపుకోవాల్సిన దీపావళి పండుగను పండితుల సూచన మేరకు ఆది, సోమవారాల్లో జరుపుకున్నారు. ఈమేరకు నూతన వాహనాలను కొనుగోలు చేసిన వ్యక్తులు ఆవాహనాలను మొట్టమొదటగా విఘ్నేనాయకుడైన గణనాధుని చెంత పూజలు నిర్వహించుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసంతో పూజలు నిర్వహిస్తుంటారు. అలాగే విజయదశమి సందర్భంగా దేవస్థానం పూజా మండపంలో భక్తులు పెద్దఎత్తున తమ వాహనాలను తీసుకువచ్చి కాణిపాకంలో పూజలు నిర్వహిస్తుంటారు. అలాగే దీపావళి సందర్భంగా కూడా తమ వాహనాలను కాణిపాకం తీసుకువచ్చి భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. ఈమేరకు వేలాది వాహనాలను తీసుకువచ్చి భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. దీనితో కాణిపాకం దేవస్థానం వాహన పూజా మండపం వాహనాలతో కిక్కిరిసింది. అలాగే కాణిపాకంలోని దేవస్థానం, ప్రయివేటు వాటర్ సర్వీసు సెంటర్లు సర్వీసు కోసం వాహనాలు బారులు తీరాయి. అలాగే పూజల నిమిత్తం వచ్చిన వాహనాలు వాహనపూజా మండపంలో బారులు తీరాయి. పూజల కోసం భక్తులు గంటల తరబడి వేచివుండాల్సిన పరిస్థితి నెలకొంది. దీనితో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు అదనపు అర్చకులను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అలాగే వాహన పూజలు కోసం వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి రావడంతో ఆలయంలో భక్తులు రద్దీ నెలకొంది.

## రెస్కోచైర్మన్‌చే ఆటో కార్మికులకు 5లక్షల బీమా

కుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



ఆటో కార్మికులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న దృశ్యం

కుప్పం రెస్కోఛైర్మన్ జిఎస్ సెంధిల్‌కుమార్ స్థానిక శ్రీ వినాయక ఆటో యూనియన్ కార్మికులకు 5లక్షల భీమా సౌకర్యాన్ని కల్పించారు. అలాగే ఆటో స్టాండులో దసరా సందర్భంగా ఆటో కార్మికులకు రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్ అందించిన ఉచిత యూనిఫాం దుస్తులను చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌లు తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ ఛైర్మన్ కుమరేష్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ఐఆర్‌ఎంకు స్టేట్ ర్యాంకు

కుప్పం, అక్టోబర్ 25 ప్రభాతవార్త



ఉత్తమ మార్కులు పొందిన ఐఆర్‌ఎం విద్యార్థులు

తిరుపతి ఎస్వీయు విడుదల చేసిన డిగ్రీ సెక ండియర్ మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాల్లో ఐఆర్‌ఎం డి గ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఛైర్మన్ బిఎం దయానిధి తెలిపారు. బిఎస్సీ (ఎంపిసిఎస్)లో ఇందుప్రియ 9.92/10మార్కులతో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అలాగే కళాశాల టాపర్లుగా నిత్యశ్రీ, దేవకి, పూజితలు నిలిచారన్నారు. అలాగే అమీన, అస్ఫియా, సుల్తానా, లక్ష్మి, రిషిక, కార్తీక్‌లు ఉత్తమ మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ సత్కరించారు.

## డిగ్రీ ఫలితాల్లో కెడిసి విద్యార్థుల ప్రతిభ



కుప్పంరూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త
తిరుపతి ఎస్వీయు విడుదల చేసిన మూడో సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక కుప్పం డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపినట్లు కళాశాల ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు. బిఎస్సీ (ఎంపిసిఎస్)లో శ్వేతశ్రీ 9.76 పాయింట్లు, ఎంఎస్‌సిఎస్‌లో శనణ్య 9.12, జిజడ్‌సిలో జ్యోతిక 9.52పాయింట్లు, బికాం (సిఎ)లో జీవిత 9.45, బిబిఎలో శ్రావ్య 8.30పాయింట్లతో కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు. ఈసందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఛైర్ పర్సన్ శాంత నాగరాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు.

## సచివాలయాల్లో ఆధార్ మేళా

శాంతిపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
మండలంలోని గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 31వతేది వరకు ఆధార్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ హేమమాలిని తెలిపారు. 2016లోపు ఆధార్ పొందిన వారు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఇందుకు రూ యాభై రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 26,27 తేదీల్లో మొరసనపల్లి, 28న శివరాంపురం, 29,31న కొలమడుగు, 25,26 తేదీల్లో కెనమాకులపల్లి, 27న మఠం, 28,29న చెంగుబళ్ల, 31న 121 పెద్దూరు సచివాలయాల్లో ఆధార్ క్యాంప్ జరుగుతుందన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీమంగళగౌరీదేవి వ్రతం



తవణంపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త:
దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం శ్రీమంగళగౌరీదేవి వ్రతంను మహిళలు సంప్రదాయబద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా దీపావళి రోజున మంగళ గౌరీదేవి వ్రతంను మహిళలు నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు గ్రామ గ్రామాన మహిళలు ఈవ్రతాన్ని ఆచరించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలోని ఆలయాల్లో ముత్తైదువలు అమ్మవారి ప్రతిమను పసుపుతో తయారుచేసి ప్రతిష్టించి నిప్పట్లు, పిండి వంటలు, పండ్లను నైవేద్యంగా సమర్పించి తాము నిత్య సుమంగళిగా వుండాలని కోరుతూ అర్చకుల మంత్రోచ్ఛరణల నడుమ భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. అనంతరం ముత్తైదువులకు పసుపు, కుంకుమలను అందజేశారు. వ్రతం నిర్వహించే మహిళలతో ఆలయాలు కిటకిటలాడాయి. వ్రతాన్ని ఆచరించే భక్తులకు ఆయా ఆలయాల నిర్వాహకులు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేపట్టారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, పుంగనూరు కుప్పం

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ అడ్మిషన్లు గడువు పొడిగింపు

చిత్తూరురూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త:
డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్‌యూనివర్శిటీ బి.ఏ. బికాం, బిఎస్సీ కోర్సులో చేరుటకు ఇంటర్ రెగ్యులర్/ ఓపన్ ఇంటర్, ఐటిఐ. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, అడ్మిషన్ పొందుటకు యూనివర్శిటీ అధికారులు ఈనెల 30వ తేదివరకు గడువు పొడిగించినట్లు కోఆర్డినేటర్ డా.సి. మీరాసాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డిగ్రీ బిఏ, బికాం, బిఎస్సీ కోర్సులలో చదువుతున్న ద్వితీయ, తృతీయ విద్యార్థుల్లో ట్యూషన్ ఫీజు చెల్లించని వారికి సైతం అక్టోబరు 30 వరకు పొడిగించారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు సెల్‌నెం. 7382929664, 9573607925లను సంప్రదించాలని కోరారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



కాణిపాకం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు శనివారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు సుధీర్‌రెడ్డి అనే భక్తుడు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డికి అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## 28న వికాస్ డిగ్రీ కాలేజ్‌లో జాబ్ మేళా

కుప్పం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
కుప్పంలోని వికాస్ డిగ్రీ కాలేజ్‌లో ఈనెల 28న ప్రముఖ క ంపెనీలచే మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ డా॥ మంజునాథ్‌బాబు తెలిపారు. ఏదేని డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంటెక్, పిజి కోర్సులు పూర్తి చేసిన వారు తమ ఆధార్, ఫోటోలు, దరఖాస్తు ఫారాలతో ఈ మేళాలో పాల్గొవచ్చని కుప్పం ప్రాంత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కుప్పం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
కుప్పం రైల్వే స్టేషన్ సమీపంలోని డికెపల్లి వద్ద రైలు పట్టాలు దాటుతున్న ఓ గుర్తు తెలియని వృద్ధుడు రైలు ఢీకొనడంతో మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. మృతుడికి సుమారు 55-60 ఏళ్ల వయసు ఉంటుందని మృతుడు టీ షర్టు ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## పేటలో అక్రమంగా ఇసుక తరలింపు ....

## పట్టించుకోని ఎస్ఈబి-పోలీసులు ....

నాయుడుపేట రూరల్ అక్టోబరు 25 ప్రభాతవార్త ;
నాయుడుపేట మండలంలోని అయ్యప్పరెడ్డిపాళెం సమీపంలో ఉన్న మామిడికాలువ నుండి కొంతమంది అక్రమార్కులు రాత్రిసమయంలో ఇసుకను అక్రమంగా తరళిస్తున్న సంబందిత ఎస్ఈబి- పోలీసులు పట్టించుకోవడంలేదని గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలం నుండి అయ్యప్పరెడ్డిపాళెంకు చెందిన కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా రాత్రిసమయంలో మామిడికాలువ నుండి ట్రాక్టర్లు ద్వార ఇసుకను ఇతరప్రాంతాలకు తరళించి లక్షలరూపాయలు దోచుకుంటున్నారు. సూళ్ళూరుపేట, తడ, ఆరంభాకం తదితర ప్రాంతాల్లో ఇసుకకు మంచిగిరాకి ఉండటంతో అక్రమార్కుల వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకొని అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నాడు నేడు పనులు పరిశీలన



నాడు నేడు పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంఈవో

కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త
కోట మండలం వంజివాక గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను మంగళవారం ఎంపీడీవో మారెళ్ల భవాని, ఎంఈఓ వెంకటసునీల్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భవాని మాట్లాడుతూ మండలంలో రెండుఫేజ్ కింద ఐదున్నర కోట్లతో నాడునేడు పనులు జరుగుతున్నాయని చెప్పారు. నేడు ప్రాథమిక పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల కంటే ఎందు కొత్తగా ఉన్నాయని, చక్కని వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని చెప్పారు. ఇదంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయమని చెప్పారు.

## ఘనంగా దీపావళి వేడుకలు

రామకుప్పం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
మండలంలో దీపావళి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వర్షాలు బాగా కురవడంతో ప్రజలు సంతోషంగా పండగ జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చారు. కాగా మంగళవారం సూర్య గ్రహణంతో ఆలయాలు సాయంత్రం దాకా మూతపడ్డాయి.

## తల్లీకూతురు కుటుంబీకులకు అప్పగింత

కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త
కోట మండలం గూడలి పంచాయతీ దక్షిణపాలంకు చెందిన తల్లీకూతురు ఇటీవల అదృశ్యమయ్యారు. ఆ మేరకు కుటుంబ సభ్యులు కోట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. శ్రీకాకుళం జిల్లా పలాస గ్రామంలో తల్లీకూతురు బంధువుల ఇళ్ల వద్ద ఉండటంతో వారిని తీసుకొచ్చామని పోలీసులు తెలిపారు. ఆ మేరకు వారిని కుటుంబీకులకు అప్పగించారు.

## ఆంధ్రా పులికాట్ జాలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆలయ్య



తడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త
ఆంధ్రాప్రదేశ్ పులికాట్ సరస్సు జాలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తడ కుప్పానికి చెందిన పి.ఆలయ్య ఎంపికయ్యారు. తడ మండలం కారూరుమిట్ట వద్ద ఉన్న ఈ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆలయ్యను ఎన్నుకున్నారు. ఇంతకుముందు అధ్యక్షునిగా ఉన్న ఇరకంకు చెందిన జయపాల్‌ని సంక్షేమ సంఘం తొలగించింది. దీనితో కొత్త అధ్యక్షుని ఎన్నిక అనివార్యమైంది. సంఘం నాయకులు సమావేశమై ఆలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తడ సర్పంచ్ కె.ఆర్ముగంతో పాటు పలు కుప్పాల నాయకులు రాజకీయాలకు అతీతంగా కొత్త అధ్యక్షుడిని నియమించారు. 17 కుప్పాలకు చెందిన పులికాట్ జాలర్ల సంక్షేమానికి పాటుపడతానని ఈ సందర్భంగా ఆలయ్య హామీ ఇచ్చారు.

## పట్టభద్రుల ఓటర్లకు 1200 మంది దరఖాస్తులు

కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త
తూర్పురాయలసీమ పట్టభద్రుల ఓట్ల కోసం మండలంలో 1200 మంది దరఖాస్తులు చేసుకున్నారని తహశీల్దార్ పద్మావతి చెప్పారు. ఆమె మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కలిపి 1200 మంది నేటివరకు దరఖాస్తులు చేసుకొని ఉన్నారని తెలిపారు. దూరప్రాంతాల్లో ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా డిగ్రీ పూర్తి చేసిన వారు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

## ఉపాధి పథకం క్లస్టర్ల కుదింపు

కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త
ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం ఉన్న క్లస్టర్ల సంఖ్య ను ప్రభుత్వం తగ్గించింది. గూడూరు నియోజకవర్గంలో రెండు క్లస్టర్ల ఉండగా, ఒకటి సూళ్లూరుపేట, మరోఒకటి గూడూరు నియోజకవర్గం ఉండేవిని కోట ఎపిఒ విజయమ్మ తెలిపారు. ఆమేరకు ఈనెల 12 న నోట్ ఆర్డర్ జారీ అయిందన్నారు. గూడూరు నియోజక వర్గంలో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, డక్కిలి, బాలయపల్లి, మండలాలు వస్తాయన్నారు, మిగతా మండలాల్లో సూళ్లూరు పేట నియోజకవర్గంలో కలుస్తాయన్నారు. నూతన క్లస్టర్ల ప్రక్రియ ఇప్పటికే సాంకేతికంగా సిద్దం చేసినట్లు చెప్పారు. కొంత కాలంగా సెంట్రల్ సర్వర్ ద్వారా నిధులు మంజారు కావండంతో పాటు ప్రతి విషయం ఆసర్వర్ ద్వారానే ఉన్నత స్థాయి అధికారులకు చేరుతోంది. ఈ సందర్భంగా జరుగుతున్న మార్పుల్లో భాగంగానే కలస్టర్ల కుదింపు జరుగోతందని అధికారులు చెబుతున్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి



మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ సునీల్‌కుమార్, ఎంపీడీవో భవాని

కోట, అక్టోబర్ 25 ప్రభాతవార్త
పాఠశాలల విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని ఎంపీడీవో మారెళ్ల భవాని, ఎంఈఓ వెంకటసునీల్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని వంజివాక ప్రాథమికోన్నత పాఠశాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం పెట్టారని సూచించారని చెప్పారు. ఆ మేరకు అన్ని పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని పెడుతున్నట్లు చెప్పారు. ఖచ్చితంగా ప్రభుత్వ మెనూను పాటించాలని సూచించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదన్నారు.

## లిటిల్‌రోస్ విద్యార్థులచే ఎకో ఫ్రెండ్లీ ర్యాలీ

చిత్తూరురూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త:
చిత్తూరు పట్టణం, గాంధీరోడ్డులోని లిటిల్‌రోస్ కిడ్స్ ప్యారడైస్ చిన్నారులచే కాలుష్యరహిత వాతావరణాన్ని ఏర్పరచడానికి అలాగే పక్షులు, జంతువులు, చెట్లను పరిరక్షించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ వీధుల్లో ర్యాలీని నిర్వహించినట్లు లిటిల్‌రోస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ డా.బి.గోపాలక్రిష్ణమూర్తి తెలిపారు. సేవ్ నేచర్, సేవవ్ ప్లాంట్స్, సేవ్ బర్డ్స్, సేవ్ అనిమల్స్, అవాయిడ్ క్రాకర్స్ అంటూ నినాదాలు చేస్తూ టపాకాయలు పేల్చి వాతావరణాన్ని కలుషితం చేయడం బదులు మట్టిప్రతిభలను వెలిగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రాధిక, లోహిత్‌కుమార్, అకడమిక్ ఇన్‌ఛార్జీ దుర్గాశ్రీ, లిటిల్‌రోస్ కిడ్స్ పార్యడైస్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే..!

సూళ్లూరుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త
సూళ్లూరుపేట పట్టణంలోకి ప్రవేశించే ముఖద్వారం వద్ద హిందూ స్మశాన వాటిక సమీపంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ప్రమాదకరంగా గుంటలు ఏర్పడినప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో చెరువును తలపించేలా నీళ్ల నిలిచిపోయే ప్రక్రియ పరిపాటిగా మారింది. గత కొన్నేళ్లుగా ఈ తతంగం జరుగుతున్నప్పటికీ దీన్ని పట్టించుకునే వారే కరవయ్యారు. ఈ నేపథ్యంలో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు ఈ రోడ్డుపై ప్రమాదకరమైన గుంట ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు ఈ గుంటను చూడకుండా పయనించి ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం ఎంతోమంది వీఐపీలు, ప్రజలు పయనించే మార్గమైన ఈ రోడ్డు దుస్థితి గురించి సంబంధింత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఆదమరిచారంటే అంతేసంగతులు.



ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంట

# తిరుపతి డివిజన్

# అవగాహన లేని ప్రత్యేక ఆధార్ డ్రైవ్

### నిర్లక్ష్యం వీడని పంచాయతీ కార్యదర్శులు



సత్యవేడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త : ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో మండలాధికారుల నిర్లక్ష్యం మరోమారు నిరుపించబడింది. వివరాల్లోకి వెళ్తే ఆధార్ నమోదు ప్రత్యేక డ్రైవ్ పై మండలం ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆయా పంచాయితీ కార్యదర్శులు వైఫల్యంపై చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు. సోమవారం మండలపరిధిలోని కన్నావరం, సత్యవేడు సచివాలయం-1లో ప్రత్యేక ఆధార్ డ్రైవ్‌ను నిర్వహించారు. అయితే ప్రజలు ఆధార్ నమోదు కేంద్రాలు వెలవెలపోయాయి. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను స్థానిక ఎంపీడీవో విజయకుమారి, సత్యవేడు సర్పంచ్ మంజులా రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారఉల ఆదేశాలతో ఆధార్ నమోదు, పేర్లు, పుట్టినతేదీ, మొబైల్ నెంబర్లు మార్పులు, చేర్పులతో పాటు 2010-2016 మధ్య ఆధార్ కార్డు పొందిన లబ్ధిదారులు తమ దగ్గర వున్న గుర్తింపు పత్రాలతో బయోమెట్రిక్ వంటి వాటిని అప్‌డేట్ చేసుకోవాలని ఆమె సూచించారు. అంతేకాక 5-15సంవత్సరాల లోపు వున్న పిల్లలు తప్పనిసరిగా ఆధార్ నమోదు ప్రక్రియలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆయా పంచాయితీ కార్యదర్శులు, గ్రామవాలంటీర్లపై ఉందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అలాగే 26వ తేదీన అలిమేలుమంగాపురం, సత్యవేడు-2, 27న సత్యవేడు-4, శిరణంబూదూరు, 28న ప్రభుత్వ ఉన్నతపాఠశాల, ఆంబాకం, 29న సత్యవేడు మాస్టర్ స్కూల్, మదనంబేడు జడ్పీఉన్నత పాఠశాల తదితర కేంద్రాల్లో ఆధార్ నమోదు నిర్వహి స్తున్న ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు పంచాయితీ కార్యదర్శి ముని రవికుమార్, డిజిటల్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు ప్రారంభం



నారాయణవనం, అక్టోబర్ 25 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని సచివాయాల్లో ఆధార్ క్యాంపులను ఇన్‌చార్జీ ఎంపిడిఓ గుణశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ప్రారంభిం చారు. మంగళవారం నుంచి 2నెల 31వ తేది వరకు ఈ క్యాంపు జరుగుతుందని, మార్పులు, చేర్పులు చేసుకోవడానికి వీలు కల్పించడం జరిగిందన్నారు. మంగళవారం ఈ క్యాంపు భీమునిచెరువు, పాలమంగళం ఉత్తరపుకండ్రిగలోని సచివాలయాల్లో ప్రారంభించారు. అదిక సంఖ్యలో పాల్గొని ఆధార్‌లోని పొరబాటులను సరి దిద్దుకున్నారు. 26వతేది బుధవారం పాలమంగళం ఉత్తరపుకండ్రిగ, కొండలచెరువు, 27న పాలమంగళం దక్షణపుకండ్రిగ ఉన్నత పాఠశాల, కొండలచెరువు, 28న పాలమంగళం దక్షణపుకండ్రిగలోని జడ్పీ ఉన్నత పాఠశాల, నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల, 29న తుంబూరు సచివాలయం, నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాల, 31న తుంబూరు సచివాలయం, కీళగరం యుపి స్కూల్‌లో ఆదార్‌క్యాంపులు జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు.

## బిపి మండల్ నివేదికతోనే బి.సిలకు రిజర్వేషన్లు

### -నవంబర్ 27న తిరుపతిలో ఆయన విగ్రహ ఏర్పాటు



తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: చట్టసభల్లో బి.సిలకు రిజర్వేషన్లు పొందటానికి బిందేశ్వరి ప్రసాద్ మండల్(బిపి మండల్) నివేదిక కీలకమయిందని. తద్వారా ఎంతోమంది బి.సిలు నేడు విద్య, ఉపాధిలో తమ హక్కును సాధించుకుంటున్నారని బి.సి సంఘర్షణ సమితి అధ్యక్షుడు బుసగాని లక్ష్మయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నవంబర్ 27న బిసి సంఘర్షణ సమితి అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ మార్గ్ వద్ద బిపి. మండల్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను నేతలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని అధ్యయనం చేసి తన నివేదిక ద్వారా బిసిలకు నేడు సముచిత స్థానం కల్పించిన ఘనత బిపి. మండల్‌దన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చిత్తూరు, తిరుపతి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో బిసిలందరూ హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు అశోక్‌సామ్రాట్ యాదవ్, వాసు యాదవ్, అక్కినపల్లి మునికృష్ణయ్య, మస్తానమ్మ, గోపాల్, సాకం నాగరాజు, సాకం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరు రాష్ట్రాల మధ్య శాంతిని దూరం చేస్తుంది



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : పుత్తూరు టోల్ ప్లాజా లా విద్యార్థులపై జరిగిన దాడి ఇరు రాష్ట్రాల మధ్య శాంతిని దూరం చేస్తుందని మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పుల్లయ్య మాట్లాడుతూ టోల్‌ప్లాజా సిబ్బంది లా విద్యార్థులపై దాడి ఎందుకు చేశారు, ఒకవేళ అలా విద్యార్థులు తప్పు చేసి ఉంటే ప్రతి టోల్ ప్లాజా వద్ద పోలీసు యంత్రాంగం చూసుకుంటుందన్నారు. ఉంటే వారికి ఎందుకు అప్పగించలేదని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం రెండు రాష్ట్రాల మధ్య శత్రుత్వాన్ని పెంచే విధంగా ఉందని తెలిపారు. జైబీం ఆర్మీ వ్యవస్థాపకులు పులి. శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రాల మధ్య శత్రుత్వాన్ని పెంచేవిధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నై మరియు తిరుపతి నగరాలు విడిపోయిన విషయం తెలిసిందే. నేడు ఒకరిపై ఒకరు దాడిచేసుకోవడం రాష్ట్రాల అభివృద్ధికి కుటుంపడుతోందని ఇకనైనా దాడికి మూల కారకులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య రాజకీయ మేధావులు, మరియు అధికారులు ఈవిషయమై చర్చించి ప్రజలకు ఆవేశాలను తగ్గే విధంగా సమయస్ఫూర్తిని నెలకొల్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జైభీం ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి పవన్‌కుమార్, కన్నలిరమేష్, సాధుభాస్కర్, సిపిఎం పట్టణ అధ్యక్షుడు గంధం మణి, గురవయ్య, మైనార్టీ నాయకులు తహలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణంతో మూతపడ్డ ఆలయాలు



నారాయణవనం, అక్టోబర్ 25 ప్రభాతవార్త : మంగళవారం సూర్యగ్రహణంతో మండలంలోని అన్ని టిటిడి ఆలయాలతో పాటు మిగిలిన ప్రైవేటు ఆధీనంలోని ఆలయాలను అన్నింటిని మూసివేశారు. నారాయణవనంలో వెలసిన టిటిడి ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు ఆంజనేయస్వామి, చంపకవల్లీ సమేత పరాశారేశ్వర, భద్రకాళీ సమేత వీరభద్రస్వామి, సముదాయం శక్తి వినాయకుని, అవనాక్షమ్మ, మరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామి వారి ఆలయాలను ఉదయం 8.10గంటల నుంచి మూసి వేశారు. రాత్రి 7.30గంటలకు గ్రహణం వీడిన తర్వాత ఆలయాలను తెరిచి శుద్ధి, పుణ్యవచనం, సంప్రోక్షణ నిర్వహించిన తర్వాత స్వామి, అమ ్మవార్లకు నైవేద్యం సమర్పించుకున్నారు. కైలాసకోనలోని కామాక్షాంభిగ సమేత కైలాసధుని ఆలయం, సింగిరికోనలోని శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయం, నారాయణవనంలో తాతా సొరకాయులస్వామి, దూండి వినాయకుని ఆలయాలను కూడా మూసి వేశారు. గ్రహణం వీడిన తర్వాత అన్ని ఆలయాలను శుద్ధి చేశారు.

## లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

### :పాజిటివ్ వాతావరణం అలవాటుచేసుకోవాలి..విద్యార్థి దశ కీలకం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలని, పాజిటివ్ వాతావరణంతో అలవాటుచేసుకోవాలని శ్రీకాళహస్తి సిఐ అంజూ యాదవ్ అన్నారు. దీపావళి సందర్భంగా ఆమె బిసి హాస్టల్ విద్యార్థులను కలసి దీపావళి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు దశ దిశ నిర్దేశం చేసారు. విద్యార్థి దశ కీలకమైనది. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను స్మరించుకోవాలని అంజూ యాదవ్ సూచించారు. ఎవరైనా జన్మతహా మేధావులు కాదన్నారు. చదువుకునే రాణించారన్నారు. మన చదువును లక్ష్యం ఏర్పాటు చేసుకొని చదవాలన్నారు. క్రమశిక్షణ, మన బాధ్యతలు నిర్ధేశించుకొని ముందుకు సాగాలని సిఐ సూచించారు. మన తల్లిదండ్రులు ఎన్నో ఆశయాలతో ఇక్కడ తాము రెక్కలుముక్కలు చేసుకొని చదివిస్తున్నారు. ఆ విషయాన్ని గుర్తించుకోవాలి. అలాగే మనకంటూ ఓ లక్ష్యం ఉండాలి. పోలీసు కావాలా? తహశీల్దార్ కావాలా? అనేది నిర్ణయించుకోవాలని సాధనకు ప్రయత్నించాలని ఆమె సూచించారు. మీకు హాస్టల్‌లో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సిఐ సూచించారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలి. స్పోర్ట్స్ మెన్ స్పిరిట్ అలవాటుచేసుకోవాలని బోధించారు. హాస్టల్‌లో భోజనం బాగుందా? అని తెలిపారు.

## ప్రేమ విఫలం: యువకుడు ఆత్మహత్య



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : తమిళనాడులో ప్రేమలో విఫలమైన యువకుడు శ్రీకాళహస్తిలోని దేవస్థానం అతిధి గృహంలో ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సిఐ అంజూ యాదవ్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడులోని టి నగర్‌కు సమీపంలోని తిరువళ్ళూరు జిల్లాలోని రెడ్‌హిల్స్‌కు చెందిన రామకుమార్ (26), శ్రీరామ్‌చిట్స్‌లో ఉద్యోగం చేస్తున్నారు. అక్కడే పని చేస్తున్న యువతితో ప్రేమలు పడ్డాడు. అయితే రామకుమార్ ఆర్యవైశ్యులు, అమ్మాయి వడియార్స్ కావటంతో కులాలు వేరు కావటంతో ఇబ్బంది ఏర్పడింది. అయితే రామకుమార్ దేవాలయానికి వెళ్ళి వస్తామని ఇంటి నుంచి బయలు దేరినట్లు తమ ప్రాథమిక విచారణలోతెలిసిందని సిఐ వివరించారు. కానీ ఏ దేవాలయానికి వెళుతున్నాడో తెలపలేదని వివరించారు. ఇక్కడకు వచ్చిన రామకుమార్ దేవస్థానం సత్రంలోని ఓ గదిని అద్దెకు తీసుకున్నాడు. మిల్క్ ఫ్లేవర్‌లో విషాన్ని కలుపుకున్నాడు, విషం డబ్బాను దూరంగా పడేసాడు. ఈ సందర్భంగా తన ఆత్మహత్యకు ఎవ్వరూ కారకులు కాదని పేర్కొన్నాడు. అయితే సిఐ పేర కూడా ఓ నోట్ రాసినట్లు వివరించారు. తన ఆత్మహత్యకు కారణాలేమిటో అందరికి తెలుసునని కాబట్టి తన శవాన్ని తన తల్లిదండ్రులకు అప్పగించాలని కోరుతూ ఉత్తరం రాసినట్లు సిఐ వివరించారు.

## దళితుల ఆత్మీయ సదస్సుకు రండి

### -మంత్రి పెద్దిరెడ్డికి దళిత నేతల విజ్ఞప్తి

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 25 ప్రభాతవార్త: తిరుపతిలో కొద్ది రోజులలో జరగబోవు దళితుల ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా తప్పక హాజరు కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని క్రిస్టియన్ జేఏసి చైర్మన్ డా॥యలమంచిలి ప్రవీణ్, ఎస్వీ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధులు ఆహ్వానించారు. సోమవారం మంత్రి పెద్దిరెడ్డిని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తలారి రాజేంద్ర, కె. ఆంజనేయులు, నూకతోటి రాజేష్, బి.రాజు, పి.బాల, కె.లోకనాథం, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం దరఖాస్తులకు చివరి రోజు

రేణిగుంట, అక్టోబరు 25 ప్రభాతవార్త: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అనుబంధ పరిధిలో నడపబడుతున్న రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్యపురం రాస్ కేవీకే వ్యవసాయ పాలిటెక్నిక్‌లో 2022-23 విద్యా సంవత్సరానికి గాను రెండు సంవత్సరాల వ్యవసాయ డిప్లొమా కోర్సులో చేరటానికి ప్రవేశం కొరకు దరఖాస్తుకు బుధవారం చివరి రోజని ప్రిన్సిపాల్ శ్రీనివాసులుతెలిపారు. 10వ తరగతి పూర్తయిన విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 7095688326, 9849957874 నంబర్లకు సంప్రదించాలని అన్నారు.

## బైక్ చోరీ కేసులో ఇద్దరు అరెస్టు

తడ, అక్టోబరు 25 ప్రభాతవార్త: తడ మండలం చేనిగుంటలో గత జూన్ నెల 6వ తేదీన ఒ బైక్ దొంగతనం జరిగింది. ఆ కేసులో మంగళవారం ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. చోరీకి గురైన వాహనంతో సహా తడకు చెందిన లోకేష్, బిలాల్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## మూడు ద్విచక్ర వాహనం, ఆటో వేలం పాట

నింద్ర, అక్టోబరు 25 ప్రభాతవార్త : నింద్ర పోలీసుస్టేషన్‌లో ఈనెల 27వతేది గురువారం మూడు ద్వీచక్ర వాహనం, ఒక ఆటోను వేలం వేయనున్నట్లు నింద్ర యస్ఐ వెంకటసుబ్బమ్మ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వివిధ రకాల కేసుల్లో రికార్డులు లేని టివియస్ పిఫిటి, స్కూటీ, హీరోహోండా, ఆటో వాహనాలను సీజ్ చేసిన వాటిని వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి వున్నా వారు వేలంపాటలో పాల్గోన వచ్చునని అన్నారు.

## ఉపాధి పనులపై బహిరంగ తనిఖీ

### ఉపాధీ ఏపీవో భాస్కరయ్య

సత్యవేడు, అక్టోబర్ 25, ప్రభాతవార్త: మండలంలో గత మూడేళ్ళుగా జరిగిన ఉపాధి పనులపై బుధవారం బహిరంగ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవోభాస్కరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఏపీవో మాట్లాడుతూ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంలో 2019-2020, 2020-2021, 2021-2022లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10గంటలకు బహిరంగంగా చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సామాజిక తనిఖీకి డ్వామా పీడి శ్రీనివాసన్ అధ్యక్షత వహిస్తారన్నారు. అంతేకాక మండల ప్రజాప్రతినిధులు కూడా హాజరవుతారని ఆయన తెలియజేశారు. ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్లు అందరూ తప్పక హాజరవ్వాలన్నారు.

## సూర్యగ్రహణంతో మూతబడ్డ దేవాలయాలు





సూర్యగ్రహణంతో బోసిపోయిన వీధులు

పుత్తూరురూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పదాలు సూర్యగ్రహణం సందర్భంగా ఆలయాలు మూతబడ్డాయి. అలాగే పట్టణంలో జనసంచారం లేక బోసిపోయింది. సాయంత్రం 6.30 నిమిషాల తరువాత మూతబడ్డ దేవాలయాల్లో గ్రహణానంతరం ఆలయాలను శుద్ధి చేసి అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వరహించారు. తులరాశి, కర్కాటక రాసి, వృశ్చిక రాశి, మీన రాశి వారు గ్రహణ శాంతి కార్యక్రమాలను ఆలయాల్లో నిర్వహించారు. అలాగే దానాలు వెండి సూర్య బింబము గోధుములు, ఉలవలు ఎరుపు వస్త్రాలు ఆలయాల్లో ఇచ్చారు.

## శాస్త్రోక్తంగా కేధారనాధ గౌరీవ్రతం



వడమాలపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వడమాలపేటలోని ఉమామేశ్వర దేవాలయంలో దీపావళి అమావాస్య సందర్భంగా మంగళవారం సాయంత్రం కేదారనాథ గౌరీవ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు శివ, సాయిల ఆధ్వర్యంలో కలిసోద్వాసన, వినాయక పూజ నిర్వహించారు. అనంతరం శివపార్వతుల ఉత్స వ విగ్రహాలను పూలమాలలతో అలంకరించారు. కేధారనాధ గౌరీవ్రత కథ చెబుతూ నోము దారాలకు పూజలు చేయించారు. అమ్మవారికి నారీకేల, కర్పూర నీరాజనాలు సమర్పించారు. అనంతరం పూజలుచేసిననమో దారాలను వేదమంత్రాల నడుమ వ్రతం చేసిన మహిళల చేతి మణికట్టుపై ధారణ చేయించారు. మహా మంగళ హారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## క్రీడల్లో సత్తా చాటిన శ్రీచైతన్య విద్యార్థులు

తొట్టంబేడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త : పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన శ్రీకాళహస్తి నియోజకవర్గ క్రీడల్లో శ్రీచైతన్య పాఠశాల బ్రాంచి-3 విద్యార్థులు తమ ప్రతిభను చూపినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. కబడ్డీ విభాగంలో అండర్-14లో వి.సుశాంత్, మరియు అండర్-17లో ఎస్. జగన్, బాడ్మింటన్ విభాగంలో అండర్-14లో అక్షయ, రిషిక మరియు అండర్-17లో ఎం.ఆశ్రితలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికకావడం విశేషమన్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అవి ఎంతో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. అందరు క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో డీన్ కేదార్‌నాథ్, పిఈటి లత, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు

## శివయ్యసేవలో మానవహక్కుల సంఘ చైర్మెన్:



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపధ్యంలో మంగళవారం సూర్యగ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేయగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనాలకు అనుమతించారు. ఈ నేపధ్యంలో మంగళవారం మానవ హక్కుల కమిషనర్ సీతారామమూర్తి కుటుంబ సభ్యులతో విచ్చేసారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. దర్శనానంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతోప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లను ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పర్యవేక్షించారు.

## సూపర్‌వైజర్‌పోస్టులను వెంటనే భర్తీచేయాలి




తొట్టంబేడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త : రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని కోరుతూ జిల్లా నాయకురాలు ఎం.రాజేశ్వరి డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో తొట్టంబేడు ఐసిడిఎస్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా జిల్లా నాయకురాలు మాట్లాడుతూ అంగన్‌వాడీ సూపర్ వైజర్ పోస్టుల భర్తీకి చేయకపోవడంతో ఉన్నవారితో పర్యవేక్షణ కొరవడిందని అంతేకా కుండా పనిభారం కూడా ఎక్కువైందన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీశాఖలో ఉన్న పోస్టులను భర్తీని వెంటనే ప్రారంభించాలన్నారు. సమావేశంలో సిఐటియు నాయకులు ఎన్.నాగరాజు, పి.గురవయ్య, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు ఏ.పూర్ణ, ప్రాజెక్టు కార్యదర్శిగా సి.రేవతి, కమిటీ సభ్యులు మహేశ్వరి, భారతీ, కళ్యాణి, చిరంజీవి, జ్ఞానమ్మ, హరిత, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో మహిళలకు న్యాయం లేదు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో మరో ఆడబిడ్డ చంద్రిక వైసిపి వాలంటీరు చంద్రశేఖర్ చేత ప్రేమ పేరుతో మోసగించబడి బలైపోయిందని పలువురు తెలుగుమహిళలు, నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండు వద్ద తిరుపతి తెలుగుదేశంపార్టీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, రాష్ట్ర బిసి సాధికార కమిటీ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల్‌రవి, కన్నావరం హరిబాబులు ఏరియా ఆస్పత్రికి చేరుకుని కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని భరోసాకల్పించారు. ఈసందర్భంగా చక్రాల. ఉష మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకుఅత్యాచారాలు పెరిగిపోతున్నాయని అయితే ఒక్కరికైనా శిక్షపడిందా సిఎం గారూ అని ప్రశ్నించారు. ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నేడు ప్రజలపాటిట శాపంగా మారిందన్నారు. అనంతరం మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. మృతురాలి తల్లిదండ్రులకు బొజ్జలబృందమ్మ, వంగలపూడి అనితలు పోన్‌లో పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## టపాకాయలు పేలి తృటిలో తప్పిన ప్రమాదం..రూ.2లక్షలు నష్టం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : దీపావళి సందర్భంగా వీధిలో టపాకాయలుపేలి ఇంటిపై పడడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. పట్టణంలోని 20వ వార్డు కైలాసగిరి కాలనీలో నివాసం ఉంటున్న రవి, మునెమ్మలు నివాసం ఉంటున్నారు. సాయంత్రం ఏడుగంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వీధిలోటపాకాయలు పేల్చడంతో ఇంటిపక్కనే ఉన్న గడ్డివామి మండుకుని ఇల్లు దగ్దంఅయ్యింది. తృటిలో పెను ప్రమాదం తప్పినట్లు బాధితులు తెలిపారు. దీంతో ఇంట్లో ఉన్న ఫర్నిచర్ కాలిపోవడంతో పాటు సుమారు రూ. 2లక్షలు నష్టం వాటిలినట్లు బాధితులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి కుటుంబానికి పరిహారం చెల్లించాలని కోరారు.

## వినియోగదారులకు అవగాహన కల్పించండి..కలెక్టర్



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : వినియోగదారులకు అవగాహన కల్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ప్రింట్, ఎలక్ట్రానిక్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సు మెంటు డిప్యూటీ చైర్మన్ వై.కోటేశ్వర బాబుకు సూచించారు. ఈసందర్భంగ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలు అందించారు. ఈసందర్భంగా కోటేశ్వరబాబు ప్రము ఖశైవక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని హోటల్లలో నాణ్యత చాలా అధ్వానంగా ఉందని దుకాణదారులు ఎంఆర్‌పికంటే ఎక్కువగా విక్రయిసు_న్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌సిఆర్‌సి ఆధ్వర్యంలో వినియోగ దారులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈవిషయమై తాను కూడా ఆర్డీవో మాట్లాడుతామని కలెక్టర్ వివరించినట్లు తెలిపారు.

# సామూహికం రద్దు...ఎవరికి వారు నోచుకున్న నోములు



శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదార గౌరీ వ్రతానికి సంబంధించి ఆలయాధికారులు సూర్యగ్రహణం సందర్భంగా సామూహికంగా నిర్వహించలేమంటూ రద్దు చేసారు.ఈ సామూహిక కార్యక్రమాలకు కనీసం 5 నుంచి 8వేల మంది మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా వచ్చి మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. అయితే రెండేళ్ళుగా కరోనా కట్టడితో నిర్వహించలేకపోయారు. ఈ ఏడాది మహిళా భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు అవకాశం ఉన్నా ప్రకృతి సహకరించలేదన్నట్లు మారింది. సూర్యగ్రహణంతో నిర్వహించలేదు. దాంతో మహిళలు తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే ఉపశమనంగా ఆలయ పోరోహితులు,వేదపండితులు వ్రతాన్ని ఎవరికి వారు సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం 9గంటల లోపల జరుపుకోవచ్చునని ప్రకటించారు.దాంతో మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సోమవారం సాయంత్రం నుంచే ఆలయంలో మహిళలు నోములు నోచుకోవటం కనబడింది.అయితే అధికారులు 'మహిళల మనోభావాలను గుర్తించి అమ్మవారి వద్ద ప్రసాదాలు సమర్పించటానికి' అనుమతించి మన్ననలను పొందారు.అంతేకాక సోమవారం సాయంత్రం మహిళలు తట్టలు పట్టుకొని రాగా వారిని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఒ వికె సాగర్‌బాబులు ఆహ్వానించారు.

**మూడేళ్ళుగా ఆటంకాలు:**

ప్రతి ఏడాది వేలాది మంది మహిళలతో నిర్వహించే కేదార గౌరీ వ్రతాన్ని కోవిడ్ నిబంధనలంటూ రెండేళ్ళుగా ఏకాంతం అంటూ అధికారులు మహిళా భక్తుల మనోభావాలకు స్వస్తి చెప్పారు. ఈ నేపథ్యంలోఈ ఏడాది సూర్యగ్రహణం రాగా రద్దు చేసారు.దాంతో మహిళలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆలయంలో సుమారు 20 సంవత్సరాల నుంచి ఈ వ్రతాన్ని సామూహిక వ్రతంగా నిర్వహిస్తున్నారు. గతంలో పట్టణానికి చెందిన మహిళలు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు నోమునోచుకోవటానికి ఆలయానికి వచ్చే వారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం ఎదుట అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి పసుపు దారాల్ని కట్టుకునే వారు. కాని మహిళా భక్తుల సంఖ్య పెరగటంతో ఈ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించాలని గతంలో ఉన్న ధర్మకర్తల మండలి చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి హయాంలో సామూహిక కేదార గౌరి వ్రతాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించుటకు ప్రారంభించారు

**రద్దు అయినా భక్తి భావం విడనాడలేదు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహిళలకు సంబంధించిన ఉత్సవం 'కేదారగౌరీ వ్రతం' ఈ వ్రతానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మందిభక్తులు వస్తారు. దీనికి గాను అలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేసే వారు. ఏ ఏడాది ఏడాది మహిళా భక్తుల సంఖ్య పెరుగుతుంది.సూర్యగ్రహణం సందర్భంగా దేవస్థానం రద్దు చేస్తే వచ్చిన మహిళా భక్తులు ఆలయంలోనే ఎక్కడ బడితే అక్కడ ఏకాంతంగా కూర్చొని నోములు నోచుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద తట్టలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అధికారులు, సిబ్బంది చూస్తూ నిస్సహాయంగా ఉండిపోయారు.

## శ్రీచెంగాళమ్మ ఆలయం మూసివేత



సూళ్లూరుపేట, అక్టోబర్ 25 ప్రభాతవార్త : నిత్యం భక్తుల రద్దీతో కళకళలాడుతూ ఉండే తలుపులు లేని తల్లి శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి ఆలయం మంగళవారం సూర్యగ్రహణం సందర్భంగా కొన్ని గంటల పాటు మూతపడింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయాన్ని మూసివేశారు. రాత్రి 8 గంటల వరకు ఎటువంటి దర్శనాలు అమలు చేయడం లేదని ఈఓ ఆళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. 8 గంటల అనంతరం సంప్రోక్షణ చేసి అమ్మవారికి అభిషేకం చేసిన తర్వాత భక్తులకు దర్శనాలకు అనుమతించడం జరుగుతుందన్నారు. అలాగే పట్టణంలోని పలు ఆలయాలు గ్రహణాన్ని పురస్కరించుకొని మూతవేశారు.

## సూర్యగ్రహణంతో అర్దగిరి ఆలయం మూసివేత



కాణిపాకం, అక్టోబర్ 25 ప్రభాతవార్త: సూర్యగ్రహణం కారణంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీఅర్దగిరి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయాన్ని మంగళవారం శాస్త్రోక్తంగా మూసివేశారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు కేతుగ్రస్త సూర్యగ్రహణం సంభవించడంతో ఉదయం 8 గంటలకు ఆలయంను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా మూసివేశారు. తిరిగి రాత్రి 7 గంటలకు గ్రహణానంతరం ఆలయాన్ని తెరచి శుద్ది చేసి పుణ్యాహావాచనం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు 8 గంటల నుండి మూలమూర్తి దర్శనం కల్పించారు. ఈమేరకు ఉదయం 11 గంటల నుండి జరిగే అన్ని ఆర్జితసేవలను రద్దయ్యాయి. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణంతో కాణిపాకం ఆలయం మూసివేత



కాణిపాకం, అక్టోబర్ 25 ప్రభాతవార్త: సూర్యగ్రహణం సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి ఆలయాన్ని మంగళవారం శాస్త్రోక్తంగా మూసివేశారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు కేతుగ్రస్థ సూర్యగ్రహణం సంభవించడంతో ఆరు గంటల ముందుగా ఉదయం 11 గంటలకు ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయం, శ్రీవరద రాజస్వామి ఆలయంలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా మూసి వేశారు. ఉదయం 11 గంటల వరకు యధావిధిగా భక్తుల దర్శనాలు, ఆర్జిత సేవలను నిర్వహించి అనంతరం మూసి వేశారు. తిరిగి రాత్రి 8 గంటలకు గ్రహణానంతరం ఆలయాలు తెరచి శుద్ది చేసి పుణ్యాహావాచనం నిర్వహించి స్వామివారికి పూజా కార్యక్రమాలు ఏకాంతంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం 11 గంటల నుండి జరిగే అన్ని ఆర్జిత సేవలను రద్దయ్యాయి. అలాగే బుధవారం వేకువజామున నుండి యధావిధిగా భక్తులకు మూలమూర్తి దర్శనం వుంటుందని, ఆర్జీత సేవలు యధావిధిగా వుంటాయని ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఈఓ ఎస్.రాణా ప్రతాప్ తెలిపారు. ఇదిలా వుండగా సూర్యగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసి వేస్తున్నట్లు అధికారులు ప్రకటించడంతో ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులు గణనీయంగా తగ్గిపోవడంతో ఆలయం భక్తులు లేక వెలవెల పోగా ఆలయ పరిసరాలన్ని నిర్మానుష్యంగా మారింది.

## కాణిపాకంలో వైభవంగా శ్రీమంగళగౌరీ వ్రతం

కాణిపాకం, అక్టోబర్ 25 ప్రభాతవార్త: దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో సోమవారం మహిళలు పెద్దఎత్తున శ్రీమంగళగౌరీ వ్రతంను నిర్వహించారు. దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో ఈవ్రతాన్ని మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం దీపావళి పండుగ అయినప్పటికి సూర్య గ్రహణం కారణంగా సోమవారం సాయంత్రం అమావాస్య ప్రారంభం కాగానే మంగళ గౌరి వ్రతంను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ముఖ్య అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో మండపంలో అమ్మవారి ప్రతిమను పసుపుతో తయారు చేసి పిండి వంటలు, పండ్లును నైవేద్యంగా సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం గౌరిదేవి వ్రతం అచరించడం వల్ల కలిగే శుభ ఫలితాల గురించి అర్చకులు, వేదపండితులు వివరించారు. అనంతరం మహిళా భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## అప్పలాయగుంట ఆలయం మూసివేత



వడమాలపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సూర్యగ్రహణం సందర్భంగా మంగళవారం మూసివేశారు. సూర్య గ్రహణం అనంతరం సాయంత్రం 6 గంటలకు ఆలయాన్ని తెరిచి శుభ్రం చేసిన అనంతరం అర్చకులు సం ప్రోక్షణ చేస్తారు. తదుపరి భక్తులను దర్శనానికి అనుమతిస్తారని అధికారులు తెలిపారు.

## కల్యాణ వెంకన్న ఆలయం మూసివేత



చంద్రగిరి, అక్టోబర్ 25 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణవెంకటేశ్వర స్వామి వారి ఆలయం మంగళవారం ఉదయం 8 గంటలకు మూసివేశారు. ఈ సందర్భంగా ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి మాట్లాడుతూ సూర్యగ్రహణం సందర్భంగా టిటిడి అనుబంధ ఆలయాలను మూసివేయడం జరుగిందన్నారు. మంగళవారం సాయంత్ర ం 4 గంటల నుండి 7 వరకు సూర్యగ్రహణం వుంటుందన్నారు. ఈ నేపధ్యంలో సూర్యగ్రహణానికి 6 గంటల ముందు ఆలయాన్ని మూసివేయడం ఆనవాయితీగా వస్తున్నట్ల తెలిపారు. గ్రహణం పూర్తయిన అనంతరం కల్యాణ వెంకన్న ఆలయశుద్ధి, కైంకర్యాలు నిర్వహిస్తారని అన్నారు. ఆలయ సూపరింటెండెంట్ దాసరి రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి ప్రవర్తలతో శ్రీ కేదారి గౌరీవ్రతం



పుత్తూరురూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం మండల పరిధిలోని పలు ఆలయాల్లో శ్రీ కేదార గౌరీవ్రతం(నోములు) కార్యక్రమాన్ని సోమవారం భక్తి ప్రవర్తనతో నిర్వహించారు. పట్టణంలోని కాపువీధిలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయం (నోముల గుడి), బజారు వీధిలోని శ్రీ వినాయకస్వామి ఆలయం, కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత, శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో కూడా ఈ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మున్సిపల్ పరిధిలోని కోనప్పగుంట గ్రామంలో వెలసిన శ్రీ గ్రామదేవత మూలస్థానం ఆలయంలో కూడా నోములు కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం గ్రహణం రావడం వల్ల కొన్ని దేవాలయాల్లో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## అప్పలాయగుంటలో వైభవంగా దీపావళి ఆస్థనం



వడమాలపేట, అక్టోబరు 25 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం దీపావళి ఆ స్థానంను వైభవంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా మూలవర్లు, ఉత్సవర్లను పట్టుపీతాంబరాలతో అలంకరించారు. సోమవారం ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్య కైంకర్యాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో పాటు వెంకటేశ్వరస్వామిని మాడవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. తిరిగి ఆలయానికి చేరుకున్న స్వామివారితో పాటు పద్మావతీ ఆండాల్‌లకు ప్రధాన అర్చకులు సూర్య కుమారాచార్యులు దీపావళి ఆస్థానం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శివకుమార్, టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సూర్యగ్రహణంపై అవగాహన



కుప్పంరూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త : మంగళవారం ఏర్పడిన సూర్యగ్రహణంపై మండలంలోని గుడ్లనాయనపల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూర్య గ్రహణం తిలకించేందుకు విద్యార్థులకు ప్రత్యేక కంటి అద్దాలు అందజేశారు. సూర్య గ్రహణం ఏర్పడే తీరును విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాలి సురేష్‌లు పాల్గొన్నారు.



తిరుపతి సూర్యగ్రహణం సందర్భంగా తిరుపతి గోవిందరాజస్వామి ఆలయాన్ని మూసివేసిన దృశ్యం



తిరుపతి సూర్యగ్రహణం సందర్భంగా కపిలతీర్థం ఆలయాన్ని మూసివేసిన దృశ్యం.

ప్రభాతవార్త - తిరుపతి

## అసైన్డ్‌భూమి పట్టాభూమిగా మార్పు

**- రెవెన్యూ రికార్డుల్లో పట్టాగా మార్పు- ఏడు ఎకరాలకు రిజిస్ట్రేషన్**

**- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

ఓజిలి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : ఓజిలి మండలం మనవాలి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఏడు ఎకరాల అసైన్‌మెంట్ భూమిని వంశపారంపర్యం పేరుతో పట్టా భూమిగా మార్చి ఆ భూమిని నాయుడుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించి లక్షల రూపాయలకు అమ్మేశారు. ఈ ఉదంతంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో భాగంగా ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దీంతో కథ అడ్డం తిరిగింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2017 సంవత్సరంలో పేరడంగల్‌లో గయాలుగా నమోదై ఉంది. టెన్‌వన్ అడంగళ్ వన్‌బి రికార్డుల్లో పట్టా భూమిగా నమోదు చేయించుకొని అమ్మేశారు. వీఆర్‌వో రికార్డులను పరిశీలించేటప్పటికే ఆ భూమి రిజిస్ట్రేషన్ అయి ఒక వ్యక్తి అమ్మారు.

**అసైన్‌మెంట్ భూమికి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్:**

నాయుడుపేట మండలం మేనకూరు సెజ్‌లకు పక్కనే ఉండటం, భూముల ధర కోట్లల్లో పలకడం, దీంతో అత్యాశకు వెళ్లి అడ్డగోలుగా దొరికిపోయారు. మనవాలి సర్వేనంబర్ 176లో ఒకటి, 176లో రెండు, 176లో 3లో ఆరు ఎకరాల 78 సెంట్లు భూమి పేరడంగల్‌లో ప్రభుత్వ భూమిగా నమోదై ఉంది. ప్రభుత్వ స్థలాలకు రిజిస్ట్రేషన్ చేయరాదన్న నిబంధనలు ఉండగా ప్రభుత్వ భూములను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కళ్లు మూసుకుని రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు ఉన్నాయి. అసైన్డ్ భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉండగా రిజిస్ట్రేషన్ కూడకూడదు. ముడుపులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. రెవెన్యూలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా ముటేషన్ చేయించుకొని పట్టా భూములుగా నమోదు చేసుకుని వాటిని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని అమ్మడం సర్వత్రా చర్చనీయాంశమైంది. రెవెన్యూ అధికారులు రెండు సెంట్లు స్థలం ఆక్రమణ జరిగితే వెంటనే వచ్చి నిలుపుదల చేస్తారు. అలాంటిది అసైన్‌మెంట్ భూమిని పట్టాభూమిగా మార్చి లక్షలకు అమ్ముతుంటే రెవెన్యూ అధికారులు కళ్లు మూసుకొని రికార్డుల్లో సంతకాలు పెడుతున్నారా అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## రోగులకు సత్వరం వైద్యసేవలు

**-చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించిన ప్రత్యేక కార్యదర్శి**



చిత్తూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త: చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులకు సత్వర వైద్యసేవలు అందించడానికి వైద్యాధికారులు కృషి చేయాలని ఏపీ ఎస్‌ఏసీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్, ప్రత్యేక కార్యదర్శి నవీన్‌కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిని పలు విభాగాలను ఆయన మంగళవారం ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అరుణ్‌కుమార్, అపోలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సుధాకర్ బాబుతో కలసి పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన ఐసీడీసీ కేంద్రంలో రోగుల వివరాలు, సంతృప్తికరంగా నింపడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే రోగుల ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారికి కౌన్సిలింగ్ చేసి మందులు సక్రమంగా వాడే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. అలాగే కౌన్సిలింగ్ విభాగంతో వైద్య విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. టీబీ రోగులందరికి హెచ్ఐవి పరీక్షలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ సేవలు, ఎన్‌సీడీ సేవలను ముమ్మరం చేయాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన ఏఆర్డీసీ సెంటర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అపోలో ఆస్పత్రి నిర్వహణలో ఆయన నూతన ఏఆర్డీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏఆర్డీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మస్తాన్, నాయక్, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తడ పల్లెల్లో దీపావళి వెలుగులు

తడ, అక్టోబర్ 25 ప్రభాతవార్త : చిమ్మచీకట్ల మధ్య తడ పల్లెల్లో దీపావళి వెలుగులు విరజిమ్మాయి. ఏకంగా రెండురోజుల పాటు ఈ సారి అమావాస్య రావడంతో దీపావళి రెట్టించిన ఉత్సాహంతో జరుపుకున్నారు. టపాసులు, స్వీట్ల ధరలు ఆకాశాన్నంటినప్పటికీ గత రెండేళ్లుగా కోవిడ్ కారణంగా సంబరాలకు దూరంగా ఉన్న పిల్లలు పండగను కోలాహలం మధ్య జరుపుకున్నారు. పలుచోట్ల ఉత్తర భారతదేశానికి చెందిన స్థానిక పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు, అధికారులు ఈ పండుగను ఇక్కడే జరుపుకున్నారు. చుట్టుపక్కల వారు.. వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

**గ్రహణంతో పలు ఆలయాల మూత**

దీపావళి ఉత్సవాలు అలా జరుగుతుండగానే మంగళవారం సూర్యగ్రహణం కావడంతో తడ మండలంలోని పలు ఆలయాలను మూసివేశారు. శివాలయాలతో పాటు వైష్ణవాలయాలు కూడా మూతపడ్డాయి. గ్రహణం విడిచిన తర్వాత సాయంత్రం శుద్ధి చేసి మళ్లీ ఆలయాలను తెరిచారు. దీపావళి రోజు కొందరు గ్రహణ కాలంలో పూజలు చేసుకోవడానికి ముందుకు రాలేదు. కేవలం దీపాలు వెలిగించడం, టపాసులు పేల్చడంతోనే సరిపెట్టుకున్నారు.

## గ్రహణ కాలంలో పోటెత్తిన భక్త జనం

**భారీ ఎత్తున సర్పదోష నివారణ పూజలు**



శ్రీకాళహస్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం రద్దీ పెరిగింది. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులు అక్కడ సూర్యగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూత వేయటంతో అక్కడి జనం శివయ్య దర్శనానికి తండోపతండాలుగా కదలి వచ్చారు. ఒక్కరోజు అక్కడ విడిది చేయలేక వచ్చిన భక్తులు శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి వచ్చారు. మంగళవారం ఉదయం నుంచి ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది. సన్నిధివీధి అంతా జన మయంగామారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. మంగళవారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 21 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 5వేలు దాటాయి.. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది. ఇక్కడి అతిధి గృహాలు ఏ ప్రాతిపదికపై ఎవరికి ఇస్తున్నారో అగమ్యగోచరంగా మారింది. దాంతో వచ్చే భక్తులు,విఐపిల పరిస్తితి ఆగమ్యగోచరంగా మారింది.రోజుకొక నిబంధనలతో గందరగోళంగా మారుతుంది.

**భక్తుల వివరాలు:**



శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం రూ.200 దర్శనం టిక్కెట్లుతో 650 మంది, రూ.50ల దర్శనం టిక్కెట్లులో 1736 మంది రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500లు టిక్కెట్లు 3341 మంది, రూ.750టిక్కెట్లతో 1186, రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన 426 మంది భక్తులు రూ.2500ల టిక్కెట్లు కొనుగోలు చేసి 479 మంది, రూ.5వేల టిక్కెట్లు 128 కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్నారు. కాగా అభిషేకాలు 76 శనీశ్వరాభిషేకాలు, శనీశ్వరాభిషేకాలు 4 జరిగినట్లు సమాచారం అందించారు.